క్లుప్తంగా

ఆర్థిక సాయం



ఏటూరునాగారం: మండల కేంద్రానికి చెందిన అంది సాంబశివుడు మూడేళ్లుగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటూ జీవనం గడుపుతున్నారు. ఈ మేరకు ఆర్థిక పరిస్థితి బాగలేకపోవడంతో కుటుంబ పోషణ భారమైంది. దీంతో మంగళవారం మండల కేంద్రంలో బ్లడ్ డోనర్స్ సాయంతో రూ.5వేల నగదును బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ డోనర్స్ అధ్యక్షుడు సయ్యద్‌వహీద్, గౌరవ సలహాదారుడు ఖాజాపాషా, బట్టు రమేష్, సులేమాన్, బండారి లక్కి, నారా ప్రశాంత్, ముస్తాఫా, కయ్యూమ్, గాయస్, సలీం పాల్గొన్నారు.

పరామర్శ



వెంకటాపురం(ఎం): మండలంలోని పాపయ్యపల్లి గ్రామానికి చెందిన డీసీసీబీ డైరెక్టర్, నర్సాపూర్ పీఏసీఎస్ చైర్మన్ మాడుగుల రమేష్ తండ్రి ఓదేలు సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బుర్ర సమ్మయ్య, కూరెళ్ల రామాచారి, బోడ రాములు, రామిండ్ల రాజేందర్, జానపట్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

చేయూత

చిట్యాల: మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు గుర్రపు గట్టయ్య ఇటీవల తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి పడడంతో అతని వెన్నుపూస బొక్క విరిగిపోయింది. దీంతో అతడితో కలిసి 2001–02లో పదో తరగతి చదువుకున్న 40 మంది మిత్రులు కలిసి రూ.51,500 ఆర్థిక సాయం అందజేశారు. ఆకుల సతీష్, గంగాధర్ రాజు, బోళ్ల రాజేందర్, బుర్ర రాజు, బోయిని తిరుపతి, దబ్బెట రాజు, బుర్ర శ్రీధర్ గౌడ్, తుమ్మల రమేష్, గంపల మధుకర్, లటికే రాజు, బుట్టి కుమార్, గోనే రాజు, సకినాల ప్రభాకర్, శ్రీనివాస్, చింతల కిష్టయ్య, తదితరులు ఉన్నారు.

రానున్న రోజుల్లో కాంగ్రెస్‌దే అధికారం

మహదేవపూర్: రానున్న రోజుల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్‌దే అధికారమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి విలాస్‌రావు అన్నారు. మండలంలోని అంబట్‌పల్లిలో మంగళవారం యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో ప్రజల మనస్సుల్లో కాంగ్రెస్ స్థానం మరింత పెరిందని అన్నారు. రానున్న రోజుల్లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గంలో సభ్యత్వాలను మరింత పెంచి అగ్రస్థానంలో నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాహుల్, మండలాల అధ్యక్షులు అశోక్, సందీప్, రాజేందర్, క్రాంతి, ప్రవీణ్, శివకుమార్ పాల్గొన్నారు.

6న బీసీ జర్నలిస్టుల సమావేశం

భూపాలపల్లి: 6న తేదీన బీసీ జర్నలిస్టుల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం జిల్లా నాయకుడు సామల శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం ఉంటుందన్నారు. సమావేశానికి జిల్లాలో వివిధ ప్రింట్ అండ్ ఎల్రక్టానిక్ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇతర సమస్యల పరిష్కారం కోసం చర్చిస్తామని శ్రీనివాస్ తెలిపారు.

సీపీఆర్‌తో ప్రాణాలు రక్షించవచ్చు



మహదేవపూర్: సీపీఆర్ ద్వారా గుండెపోటుకు గురైన వారి ప్రాణాలు కాపాడవచ్చని అంబట్‌పల్లి పీహెచ్‌సీ డాక్టర్ ప్రమోద్ తెలిపారు. అంబట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీపీఆర్‌పై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆకస్మికంగా గుండెపోటుకు వస్తే సీపీఆర్ చేయాలన్నారు. కోవిడ్ అనంతరం చాలామంది గుండెనొప్పి కారణంగా మృతి చెందుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం సీపీఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలు

ములుగు: ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఏఐసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సూచనల మేరకు అనర్హతవేటుకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలోని గాంధీజీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోస్టు కార్డు ఉద్యమానికి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యల కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం అప్రజాస్వామికం అన్నారు. మోదీ, అదానీల బంధం ఎక్కడ బయటపడుతుందోననే భయం ప్రధానమంత్రికి పట్టుకుందని అన్నారు. ప్రపంచ ధనికుల్లో 2014లో 609వ స్థానంలో ఉన్న అదానీ ఇప్పుడు రెండో స్థానానికి ఎలా వచ్చారని ప్రశ్నించారు. అన్నారు. పోస్టు కార్డు ఉద్యమం ద్వారా ప్రజలందరినీ ఏకం చేస్తామని అన్నారు. నెల రోజుల్లో ఆయా రూపాలలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అనంతరం నేరుగా తన చేతులతో నరేంద్రమోదీకి పోస్టుకార్డును పంపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మండలాల అధ్యక్షులు ఎండీ చాంద్‌పాషా, ఎండీ అప్సర్‌పాషా, జెడ్పీటీసీ సభ్యుడు నామా కరంచంద్‌గాంధీ, వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆకుతోట చంద్రమౌళి, బండి శ్రీనివాస్, ఎండీ షకీల్‌పాషా, మట్టివాడ తిరుపతి, ఆలోత్ దేవ్‌సింగ్, మల్లన్న, నూనేటి శ్యాం, జక్కుల రేవంత్‌యాదవ్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, పట్టణ అధ్యక్షుడు వంగరవియాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజు, గండి కుమార్, పసుల సాంబయ్య, అహ్మద్‌పాషా, రత్నం భద్రయ్య, ఎంపీటీసీ మావురపు తిరుపతిరెడ్డి, అశోక్‌గౌడ్, కుమార్‌గౌడ్, జన్ను రవి, శ్రీకాంత్‌రెడ్డి, వంశీక్రిష్ణ, కుక్కల నాగరాజు, చింతక్రాంతి, బండి మధు, చక్రపు రాజు, రాహుల్, మల్లయ్య, భిక్షపతి పాల్గొన్నారు.



గాంధీజీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే సీతక్క

నల్లెల ప్రజల మనిషి

ఉన్నన్ని రోజులు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్న నల్లెల కుమారస్వామి ప్రజల మనిషిగా పేరు గాంచారని ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రి ఎదుట యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో నల్లెల కుమారస్వామి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీతక్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. నల్లెల మృతి ప్రాంత ప్రజలకు తీరనిలోటు అని అన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ధనసరి సీతక్క

మెరుగైన వైద్యం అందించాలి



మాట్లాడుతున్న అల్లెం అప్పయ్య

వెంకటాపురం(కె): ఏజెన్సీలో విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది విధుల పట్ల అంకిత భావంతో పని చేయాలని డీఎంహెచ్‌ఓ అల్లెం అప్పయ్య అన్నారు. మండల పరిధిలోని పల్లె దావఖానను మంగళవారం ఆయన సందర్శించి వైద్య పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఎదిర పీహెచ్‌సీలో వైద్యాధికారి భవ్యశ్రీ 81మంది మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించారు. వీరిలో 11 మందిని ములుగు ఏరియా వైద్యశాలకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాయం రమణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

ఏటూరునాగారం: ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాల్లో పరీక్షలు చేయించుకోవాలని ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి మంకిడి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురం రెండో సబ్ సెంటర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధత్వ సమస్యలున్న వారు పరీక్షలు చేయించుకొని అద్దాలను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు రంజిత్ డాక్టర్ అనూష, డాక్టర్ సుమలత, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ దిలీప్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజ్‌కుమార్, ఏఎన్ఎంలు సమ్మక్క, సులోచన, ఆశ కార్యకర్తలు విజయలక్ష్మి, నాగమణి, మీనాబాయి, తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది

ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి

ఏటూరునాగారం: మహిళలు వారి ఆరోగ్యపై జాగ్రత్త వహించాలని రొయ్యూర్ పీహెచ్‌సీ డాక్టర్ సుమలత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆకులవారిఘణపురం మూడో సబ్ సెంటర్‌లో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని చేపట్టి 52 మంది మహిళలకు 8 రకాల పరీక్షలను నిర్వహించారు. ఆరోగ్య రుగ్మతులను ముందే గుర్తించి సరైన వైద్య చికిత్సలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ మౌనిక, సీహెచ్‌ఓ శారద, సూపర్‌వైజర్ కమల, ఎన్‌సీడీ స్టాఫ్ నర్సు శ్రీలత, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో వైద్య సిబ్బంది

10న విద్యుత్ వినియోగదారుల సదస్సు

వెంకటాపురం(ఎం): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఈనెల 10న విద్యుత్ వినియోగదారుల సదస్సును నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు టీఎస్ఎన్‌పీడీసీఎల్ సీజీఆర్ఎఫ్ చైర్‌పర్సన్ సత్యనారాయణ హాజరుకానున్నరని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను మార్చటం, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు పలు సమస్యలను వెంటనే పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఈ కోరారు.

అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



మాట్లాడుతున్న ఎస్సై తాజుద్దీన్

వెంకటాపురం(ఎం): అనుమానిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని ఎస్సై తాజుద్దీన్ గొత్తికోయలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని నందిపాడు గొత్తికోయగూడెంను పోలీసులు ఆకస్మిక తనిఖీ చేసి సోదాలు నిర్వహించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అమాయకులైన గొత్తికోయలను నక్సల్స్ మభ్యపెట్టే ప్రమాదముందని, వారి ప్రలోభాలకు గురికావద్దని సూచించారు. కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచితంగా పండ్ల మొక్కల పంపిణీ

భూపాలపల్లి/టేకుమట్ల: సంకల్పతరు ఫౌండేషన్ సంస్థ ద్వారా రైతులకు ఉచితంగా పండ్ల మొక్కలను పంపిణీ చేయనున్నట్లు ఫౌండేషన్ సీనియర్ ఆపరేషన్ కో ఆర్డినేటర్ వాంకుడోతు రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్ట్ పచ్చదనం తెలంగాణలో భాగంగా జిల్లా రైతులు ఒక ఎకరా నుంచి 10 ఎకరాల లోపు జీడి, నిమ్మ, జామ, యాపిల్‌బేర్, జామూన్, సీతాఫల్, సఫోటా, అంజీర, బాదం, చింత, ఉసిరి, బంగన్‌పల్లి మామిడి, దానిమ్మ, కొబ్బరి మొక్కలు అందించనున్నట్లు తెలిపారు. 5000మొక్కలు తీసుకునే రైతులకు నేరుగా రైతుల పొలాల్లోకి చేరుస్తామని, తక్కువ మొక్కలు గల రైతులు జిల్లా కేంద్రానికి వచ్చి తీసుకెళ్ళాలని సూచించారు. రవాణా ఖర్చులను సైతం సంకల్పతరు ఫౌండేషన్ సంస్థ భరిస్తుందన్నారు. రైతులు వాణిజ్య పంటలతో పాటు, పండ్ల తోటలను పెంచి ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 95531 62977 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

తునికాకు బోనస్ వెంటనే చెల్లించండి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ములుగు రూరల్(గోవిందరావుపేట): తునికాకు బోనస్‌లను వెంటనే చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం గోవిందరావుపేట మండలం పస్రా రేంజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం కార్యాలయ అధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తునికాకు కూలీలకు బోనస్ డబ్బులు 2016 నుంచి 2022 వరకు రూ.2 వందల కోట్లు విడుదల చేసి నెల రోజులు గడుస్తున్న చెల్లింపుల్లో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. కూలీల బ్యాంక్ ఖాతా వివరాలను సేకరించి డబ్బులు మాత్రం జమ చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొంది రాజేష్, గుండు రామస్వామి, చంద్రారెడ్డి, కడారి నాగరాజు, సారయ్య, లక్ష్మీ నర్సయ్య, ఎర్రక్క, సుమలత, గిరిజన మహిళలు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి



మంత్రి దయాకర్ రావును కలిసిన నాయకులు

ములుగు రూరల్(గోవిందరావుపేట): మొద్దులగూడెం గ్రామాన్ని పంచాయతీగా ఏర్పాటు చేయాలని పంచాయతీ సాధన సమితి అధ్యక్షుడు వాసం పాపయ్య అన్నారు. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును మంగళవారం జనగామ జిల్లా పాలకుర్తిలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పస్రా పంచాయతీకి 5 కిలో మీటర్ల దూరంగా, జనాభా వేయికి పైగా ఉన్నామని అన్నారు. ప్రభుత్వం నూతన పంచాయతీలను ఏర్పాటు చేస్తున్న సమయంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ గిరిజనేతరుల స్వార్థ ప్రయోజనాల కోసం పంచాయతీగా ఏర్పడకుండా అడ్డుపడ్డారని అన్నారు. గ్రామంలో ఎస్సీ, ఎస్టీ గిరిజనులము జీవిస్తున్నామని అన్నారు. సాధన సమితి నాయకులు బుర్రి సాంబయ్య, రమేష్, మహిళ అధ్యక్షురాలు విజయ, వెన్నెల, శాంతమ్మ, ఈశ్వరమ్మ, యూత్ నాయకులు శ్రీకాంత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ని సద్వినియోగం చేసుకోవాలి

వెంకటాపురం(ఎం): ఉపాధిహామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని లక్ష్మీదేవిపేట సర్పంచ్ గట్టు కుమారస్వామి పేర్కొన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ పరిధిలో గల తుమ్మలకుంటలో ఉపాధి పనులను ఆయన ప్రారంభించారు. ఉపాధి పనుల వద్ద కూలీలకు సౌకర్యాలు కల్పించాలని ఈజీఎస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్లు కేతిరి రాధిక, నల్లబెల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ కుమారస్వామి

నియామకం



మల్హర్: బీజేపీ మంథని నియోజకవర్గ కన్వీనర్‌గా మండలంలోని తాడిచర్ల గ్రామానికి చెందిన మల్క మోహన్‌రావును మంగళవారం నియమించారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర నాయకుడు, మంథని నియోజక వర్గం ఇన్‌చార్జ్ చందుపట్ల సునీల్‌రెడ్డి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కన్నం యుగదీశ్వర్, వెన్నంపల్లి పాపన్న, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్‌కు కతజ్ఞతలు తెలిపారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన



వాజేడు: పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్



వాజేడు: పరీక్ష కేంద్రం పరిశీలిస్తున్న ఎస్సై

వాజేడు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ గూడూరు లక్ష్మణ్, వాజేడు ఎస్సై రేఖ అశోక్ మంగళవారం పరిశీలించారు. విద్యార్థులు రాస్తున్న విధానాన్ని చూశారు.

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ అంటి నాగరాజు మంగళవారం పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు విద్యుత్, మరుగుదొడ్ల, తాగు నీటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నది లేనిది పరిశీలించారు.



వెంకటాపురం(కె)లో..

ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో సేవాలాల్ సేనా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చిత్రపటానికి మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గూగులోత్ సంతోష్ నాయక్ మాట్లాడుతూ.. ఇచ్చిన హామీ ప్రకారం ఎమ్మెల్యే రూ.2 కోట్లు బంజారా భవన్ నిర్మాణానికి కేటాయించారన్నారు. గిరిజనుల చిరకాల కోరికను నెరవేర్చిన వెంకటరమణారెడ్డికి నియోజకవర్గంలోని గిరిజనులు ఎల్లప్పుడు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ రాజు, నాయకులు జమ్ములాల్, బానోత్ దేవేందర్, రామన్నగూడెం సర్పంచ్ బిక్యా, నంగవత్ రాజేందర్, మహేశ్వర్, భద్రు, భావుసింగ్, చందన్ నాయక్ పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

మల్హర్: మండలంలోని తాడిచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహిళ గ్రామ కమిటీని మాజీ జెడ్పీటీసీ కొండ రాజమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా భాను, ఉపాధ్యక్షురాలుగా కవిత, ప్రధాన కార్యదర్శిగా స్వప్న, కోశాధికారిగా ప్రమీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్హల్‌రావు, గ్రామశాఖ అధ్యక్షుడు చంద్రయ్య, ఉపసర్పంచ్ చంద్రయ్య, మధు, రాజసమ్మయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

మహదేవపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శ్రీ సీతారామ సేవాసదన్ మంథని వారి ఆర్థిక చేయుతతో నిర్మించిన వాటర్ ప్లాంట్‌ను ఆ సంఘం అధ్యక్షుడు హరిబాబు, కోశాధికారి హరి మంగళవారం ప్రారంభించారు. ప్లాంట్ మొత్తం ఖర్చు రూ.1,60,000 ఉంటుందని, సేవాసదన్ నుంచి రూ.80,000 ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. అనంతరం కళాశాల నేమ్ బోర్డు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జన్ను విజయ్ కుమార్, రమేష్, మున్నయ్య, డాక్టర్.శ్రీనివాస్, రజిత, రాజేందర్, పరుశురాములు, రమేష్, అస్రా, నాన్ టీచింగ్ స్టాఫ్ వేణుగోపాల్, వెంకటయ్య, రవీందర్, కరీంబీ,శివ, భాగ్యలక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

భూపాలపల్లి రూరల్: జిల్లాలోని గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సర్వాయి పాపన్న గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు మంగళవారం హైదరాబాద్‌లో తాడి కార్పొరేషన్ లోన్ సెక్షన్ అధికారి పాముకుంట్ల రవీందర్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. గీత కార్మికులు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు సేఫ్టీ మోకులు అతిత్వరగా అందిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని విన్నవించామన్నారు. దానికి రవీందర్ గౌడ్ సానుకూలంగా స్పందించి వీలైనంత సేఫ్టీమోకులు అందించేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ శ్రీపతి గోపి గౌడ్, బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారి క్రాంతి కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర రమేశ్, జిల్లా నాయకులు పెరుమాండ్ల రవీందర్, సంఘం నాయకులు గుర్రపు తిరుపతి, బోల్లపల్లి సాంబయ్య, గుర్రపు రాజు ఉన్నారు.



రవీందర్‌ను సన్మానిస్తున్న నాయకులు

విద్యార్థినులకు రక్త పరీక్షలు



విద్యార్థునులతో వైద్యాధికారి

వాజేడు: మండల పరిధిలోని జగాలపల్లి గ్రామంలో ఉన్న బాలికల మినీ గురుకులంలో మంగళవారం రక్త పరీక్షలను నిర్వహించారు. వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్ ఆధ్వర్యంలో 75 మంది విద్యార్థునులకు రక్త పరీక్షలను చేశారు. ఇందులో ఇకరికి జ్వరం ఉండగా మరో నలుగురికి రక్త హీనత ఉన్నట్లు వైద్యాధికారి తెలిపారు.